# నిశ్వాతకము

కవిసమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ, ఎం. ఏ.,

ఏమే! కోకిల! యేల మూసెదు కుహూహేలామధుస్వానరే
ఖా మాకంద కిసాలయచ్ఛవి పతాకా చైత్రయాత్రా మతి
వ్యామిశ్రంబగు నీదు యొల్కఁగ లతాంతారామ సీమంత శో
భా మాలిన్య మెఱుంగఁజాలవొ బుభుక్షాప్రారంభ దీపించనన్.

ఆరెండు నెలల పోయిన
నీ రెండవ నెలలు వచ్చె నిసిరేమే గుఱుతా!
ఔరా! ప్రకృతిగర్భ
స్వాంతోచ్ఛ్వాసల చిహ్న సంగతి లేకన్.

లేనే లేవు వనాళి, యున్న వనముల్ శిష్వాస్త శాఖాగ్రముల్
గానే రావు సమీరపోతనటలుమన్ రానైన నోపహ్నమూ
లా నిష్ఠాతము లేమిమేసెద వనాలన్ శైత్యజాలన్ సరే
పోనీ! సాంధ్రరసాల పల్లవ రసాస్వాద్యత్యాత్తావుష్కమై.

ఎట్టజెండాలు కట్టినారీ వనమున
జెలఁగి కిసలయబుద్ధి పంపింపఁబడెను
మెండలకు నెడి చివురాకు తిలకరమక
చుట్టబెట్టిన లశిత ముల్ సుమములు తిరుగు.

అయ్యో మాడుము నారిసకను శరీరాపేతమాంసుల్ క్షుధా
దాయ్యావహమ్ములం, కీర్ణకేశులును నేత్రస్వల్ప లగ్నాసువుల్
కయ్యల్ కోసిన జీవితంబులయి చంకన్ జోలెలై కూడఁదా
మెయ్యాన్ నీదు కుహూస్వనంబు వినగా నూహింతు రానందులై.

ఆ తినఁదిండిలేని జనముందలు డొక్కలుమాడి బిచ్చగాం
డ్రై తిరుగంగ నీకెలన నమ్మములోపము లేనివార లే
దో తలుగ్గై మత్తాళిలత నూగుమఁ జాళవకోపభావ ని
ష్ణాతులు తీవ్రబుద్ధులు కిసాలయ బంగము లూడ్చునందురే.

చూత కుసుమపరిమళస్ఫూర్తి వలన
వారి ఘ్రాణేంద్రియములు తర్పణము కనవు.
చూత ఫలరసాస్వాదనస్ఫూర్తి వలన
వారి రసనేంద్రియములు తర్పణము కనవు.

ఈవనచూత పల్లవము లీకుసుమాళి జటాంపరాగముల్
దేవుఁడెఱుంగు నీవిచటఁ దిగ్గకు గొంతులు నుల్మిపోదురే!
నావచనంబునం గనను నమ్మకమంచును నన్ను దేనియున్
భూవలయంబునన్ విడిచి పోవుము నాకథునీవనాలకున్.

## సర్వధారి సాహిత్యము

8 వ పేజీ తరువాయి.

సంస్కృతులు బాగా నిరూపితం కావాలి చాలా కాలంనుంచి సారస్వత విషయంలో పామరులకు బ్రాహ్మణులకూ మధ్యగా గోడమాదిరి మధ్యమ వర్గంవారు అర్ధికంగా బలపడివున్నారు. పామరులకు సారస్వత బలం కలగలేదు. ఆపామరులందరూ జీవనానికి మధ్యమవర్గం వారిని అనుసరించక తప్ప లేదు. ఆ తప్పనిసరి జీవితంలో సారస్వత బలం సంపాదించడానికి వీలుకలుగలేదు. ఇప్పుడు కొంతగా స్వతంత్ర భారతంలో వీలుకలుగుతున్న దాకే దీనిని అపమార్గాన పెట్టడం కోసరను మధ్యమ వర్గంవారు ప్రయత్నించడము జాతికి ఒక మహాపకారం అవుతుంది. అందువలన మధ్యవర్గంవారు తమసంస్కృతిని మాత్రమే పామరులకు తమ భాషలో అందించాలని పట్టుదల పెట్టుకోరాదని గుర్తించాలి. ఆయాఅనుపానంతో మన సంస్కృతులను అన్నింటినీ జాగ్రత్తగా పామరులకు అందించి సారస్వతబలం ఇవ్వాలి. ఒకపాలికపంతు విదేశీయ సంస్కృతి అందించడమున్నా అవసరము. ఇన్నాళ్ళు పీడితములయిన దేశాలు మనమట్లూ ఉన్నవి. వానికి ఎంతోసంస్కృతి ఉంది. మనకు అంచుబాటులోఉన్న లంక•బర్మా, చీనా, టిబెట్టు, జావా, సుమత్ర దేశాలసంస్కృతిని మనం మరచిపోవడం చాలా అనర్థం. ఈ అనర్థం రాకుండా మనజాతికి ఈసంస్కృతుల ప్రబోధంద్వారా బలంఇవ్వాలి. ఈనాడుకాక పోతే రేపయినా భారత దేశం ప్రాచ్యదేశాలకు ప్రధానమవుతుంది. మళ్ళీమనం ఖండఖండాంతరాలలో ప్రబోధం ఇవ్వవలసిన అవసరం వస్తుంది. దానికి తగినట్లుగా ఈనాటినుంచీ జాతిని సమర్థం చేయాలి.

వేయువత్సరాల కొకసారి భారతదేశంలో మహావిజ్ఞానం ఉదయించుచున్నది. ఇదిమళ్ళీతరుణం జాతిని అంతనూ సారస్వత బలంకలదాన్నిగా చేయడం ఎంతయినా అవసరం. ఒకమహాసారస్వతం మళ్ళీ ఈదేశానఅవతరించాలి. ఇంకా 30సంవత్సరాలకు భారతదేశం మహావిశ్వానికి నేతృస్థానం వహిస్తుంది ఆమూతరముల తరువాత వచ్చేవిధానికై ఈనాటినుంచీ గట్టియత్నం అత్యంతమూ అవసరము. సర్వధారి వత్సరం సర్వులచేత సారస్వతము నుద్ధరింప చేసి సార్థకంకావాలి.